www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
గురువారం | 12 | ఫిబ్రవరి | 2026 | పేజీలు: 08



# ప్రశాంతంగా పోలింగ్

## పోలింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్



**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు, జిల్లాలోని 6 మున్సిపల్టీలలో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రారంభమైన వెంటనే ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్ సమీపంలో ఉన్న ఉర్దూ మీడియం పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ ఓటర్లకు చేసిన ఏర్పాట్లు, పోలింగ్ సరళిని పరిశీలించారు. అన్ని గదుల నుండి వెబ్ క్యాస్టింగ్ ఉండేలా చూడాలని, అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రథమ అందించేందుకు మెడికల్ టీంలు గేట్ సమీపంలో ఏర్పాటు చేయాలని, దివ్యాంగ ఓటర్లు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రం సమీపంలో వీల్ చైర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ కేంద్రంలోకి సెల్ ఫోన్ అనుమతించకూడదని, ఓటర్లు ఎన్నికల సంఘం అనుమతించిన 18 గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి చూపించిన వెంటనే లోపలికి అనుమతించాలని కలెక్టర్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం బోయవాడ పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ..మిగతా 2లో

# సన్న బియ్యం గేమ్ చేంజర్

## పుర పోరులో కాంగ్రెస్ క్లీన్ స్వీప్

## ఓటేసిన ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి

## మళ్ళీ అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయే

## మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి



**కోదాడ, అక్షిత ప్రతినిధి :** పుర పోరులో కాంగ్రెస్ విజయ ఢంకా మోగిస్తోంది. సన్నబియ్యం పుర ఎన్నికలకు గేమ్ చేంజర్ అయ్యింది. కోదాడ పురపాలక సంఘము పరిధిలోని 14 వ వార్డు 34 వ బూత్ లో బుధవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,కోదాడ శాసనసభ్యురాలు ఉత్తమ్ పద్మావతీలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ అధికారం చేపట్టబోయేది ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని తేల్చి చెప్పారు.ఈ విషయంలో మరోమాటకు ఎంతమాత్రం ఆస్కారం ఉండబోదని, యావత్ తెలంగాణ సమాజం ..మిగతా 2లో

# అనుమతి ఉంటేనే కౌంటింగ్ కేంద్రంలోకి

## పటిష్ట భద్రత నడుమ లెక్కింపు

## కలెక్టర్ అభిలాష అభినవ్ కౌంటింగ్ కేంద్రాన్ని ఎస్పీతో కలిసి తనిఖీ



**నిర్మల్, అక్షిత బ్యూరో :** ఈనెల 13న జరుగనున్న మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపును పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో కలిసి తనిఖీ చేశారు. కౌంటింగ్ హాళ్లలో ఏర్పాటు చేసిన టేబుళ్లు, గ్యాలరీలు, భద్రతా ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. లెక్కింపు ప్రక్రియలో ..మిగతా 2లో

# ప్రశాంతంగా ఓట్లు పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హరిత



**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఓటర్లు ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకునేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలో గల జనకాపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆసిఫాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ఉర్దూ పాఠశాలలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి ..మిగతా 2లో

## ప్రశాంతంగా ఓట్లు పకడ్బందీ ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి...

పోలింగ్ సరళిని పరిశీలించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా ఆసిఫాబాద్, కాగజ్ నగర్ మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలలో కొనసాగుతున్న పోలింగ్ సాగుతున్న తీరును సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలోని 20 వార్డులకు గాను 28 పోలింగ్ కేంద్రాలు, కాగజ్ నగర్ మున్సిపల్ పరిధిలోని 30 వార్డులకు గాను 85 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయడంతో పాటు వృద్ధులు, దివ్యాంగుల కొరకు ప్రత్యేక వీల్ చైర్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా త్రాగునీరు, నీడ ఏర్పాటు చేయడం జరిగిందని, అత్యవసర వైద్య సేవలను నిమిత్తం ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వైద్య సిబ్బందిని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ ఓటు హక్కువినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి ఉంటేనే కౌంటింగ్ కేంద్రంలోకి

మొదటి పేజీ తరువాయి...

పాల్గొనే సిబ్బంది, అభ్యర్థులు, ఏజెంట్లు మరియు మీడియా ప్రతినిధులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. అనుమతి ఉన్న వ్యక్తులను మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతించాలని స్పష్టం చేశారు. అలాగే కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టాలని, వాహనాల పార్కింగ్ కోసం సరైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఎన్నికల అధికారులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికలకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు

**ప్రశాంతంగా కొనసాగిన సత్తుపల్లి , కల్లూరు మున్సిపాలిటీల ఎన్నికల ప్రక్రియ.**

**పోలింగ్ సరళి, పోలీస్ బందోబస్త్ పరిశీలించిన పోలీస్ కమిషనర్**



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ఖమ్మం జిల్లాలో జరిగిన ఐదు మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఏదులాపురం, వైరా, కల్లూరు, మధిర, సత్తుపల్లి మున్సిపాలిటీలలో బుధవారం రోజు జరిగిన ఎన్నికల నేపథ్యంలో పలు పోలింగ్ స్టేషన్లను పోలీస్ కమిషనర్ సందర్శించారు. పోలీస్ బందోబస్త్ ఎన్నికల భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, రామానుజం, కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తో పోలింగ్ ప్రక్రియ, బందోబస్త్ ఏర్పాట్లపై చర్చించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్ పాటించేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛా యుతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకున్నాం అన్నారు, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించామన్నారు. ప్రజలు శాంతియుతవాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు.

# సన్న బియ్యం గేమ్ చేంజర్

మొదటి పేజీ తరువాయి...

కాంగ్రెస్ పార్టీని మాత్రమే కోరుకుంటుందని ఆయన సుస్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన విప్లవాత్మక సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం పురపాలక సంఘం ఎన్నికల్లో గేమ్ చెంజర్ గా మారిందన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మొట్ట మొదటిసారిగా అర్హులైన నిరుపేదలకు ఉచితంగా అందిస్తున్న నాణ్యమైన సన్నబియ్యం పంపిణీతో పేదల కళ్ళలో వెలుగులు విరజిమ్ముతున్నాయన్నారు. అటువంటి అద్భుతమైన కార్యక్రమం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ప్రజలు నీరాజనాలు పడుతుండడంతో నేడు జరగనున్న పురపాలక సంఘం ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయనుందని ఆయన పేర్కొన్నారు.



జరుగుతున్న అభివృద్ధి అమలవుతున్న సంక్షేమ పథకాలకు ప్రజామోదం లభించిందని చెప్పడానికి ఈ ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పనున్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతో మాత్రమే అభివృద్ధి, సంక్షేమం అమలు జరుగుతుందన్న నమ్మకం ప్రజల్లో బలపడిందని, మరో ఎనిమిది ఏళ్ళు రాష్ట్రాన్ని పాలించేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే నని ఆయన పునరుద్ఘాటించారు.

పదేళ్ల బి.ఆర్.ఎస్ పాలనలో ఒరిగింది ఏమీ లేదని అందుకే విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో మాజీ ఎడమ కాలువ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, కందుల కోటేశ్వరరావు, దేవరపల్లి మల్లేశ్వరి, సుందరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా పోలింగ్

మొదటి పేజీ తరువాయి...

సందర్శించి ఓటర్లతో మాట్లాడారు. సౌకర్యాలు, ఇబ్బందులపై ఆరా తీశారు.

అనంతరం మీడియా ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉదయం 7గంటల నుండి జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు క్యూలైన్లలో నిలుచున్నారని, పోలింగ్ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. ఓటింగ్ శాతం పెరిగేందుకు అవగాహన కల్పించడం వల్ల ఈ విడత ఓటింగ్ పర్సంటేజ్ పెరిగేందుకు అవకాశం ఉందన్నారు .ఓటర్లకు ఎక్కడ ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామని ,మహిళ ,పురుష ఓటర్లకు వేరువేరుగా క్యూలైన్లు ఏర్పాటు , తాగునీరు, టెంట్,కుర్చీలు, దివ్యాంగ ఓటర్లకు వీల్ చైర్లు, హెల్ప్ డెస్కు ఏర్పాటు చేశామని , ప్రత్యేకించి వార్డ్ ఆఫీసర్లను కూడా నియమించామని, ఎలాంటి



ఇబ్బంది లేకుండా చూసుకుంటున్నారని, ఏవైనా సమస్యలు వస్తే పరిష్కరించేందుకు జిల్లా స్థాయిలో ఏర్పాటు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని సమస్యలపై కంట్రోల్ రూమ్ లోని ఫోన్ నెంబర్ 18004251442 కు ఫోన్ చేసి తెలియజేయాలని ఆయన కోరారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో 100% వెబ్ క్యాస్టింగ్ చేస్తున్నామని, పోలింగ్ సిబ్బంది సంక్షేమం కోసం అన్ని చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు.



అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ద్వారా జిల్లా వ్యాప్తంగా నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్, మిర్యాలగూడ , దేవరకొండ, నందికొండ ,హాలియా, చిట్యాల, చండూరు మున్సిపాలిటీలకు సంబంధించి వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళిని పరిశీలించారు.

మున్సిపల్ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు జి. రమేష్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర, స్థానిక తహసిల్దార్ పరశురాం, తదితరులు ఉన్నారు.

# పుర ఎన్నికలు ప్రశాంతం

### ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ జి సుధీర్ బాబు

### షాద్ నగర్ పట్టణంలో ఎన్నికల తీరును పరిశీలించిన కమిషనర్

### పోలింగ్ తదితర విషయాలను వివరించిన డిసిపి సిహెచ్ శిరీష రాఘవేంద్ర

### డీసీపీ కార్యాలయానికి స్థల పరిశీలన



షాద్ నగర్, అక్షిత ప్రతినిధి : మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ జి సుధీర్ బాబు స్పష్టం చేశారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఒకటో వార్డులో మున్సిపల్ ఎన్నికల కేంద్రాన్ని కమిషనర్ సుధీర్ బాబు పరిశీలించారు. స్థానిక డిసిపి సిహెచ్ శిరీష రాఘవేంద్ర ఒకటో వార్డులో పోలింగ్ కేంద్రాన్ని కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతో.. ఎంతో అభివృద్ధి చెందిన అమెరికా లాంటి దేశాల్లో కూడా ఉన్నఫలంగా ఓటు హక్కు ఉండదని, కానీ భారతదేశంలో రాజ్యాంగం కల్పించిన ప్రధానమైన ఓటు హక్కు 18 ఏళ్లకే మనకు వర్తిస్తుందని ఇలాంటి శక్తివంతమైన ఓటు హక్కును ప్రతి ఒక్కరు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా వినియోగించుకోవాలని సుదీర్ బాబు సూచించారు. ఎన్నికల్లో డబ్బు మద్యం తదితర ప్రలోభాలకు గురి చేసిన సందర్భంగా రోజువారిగా ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ పరిధిలో కేసులు నమోదయ్యాయనీ తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుగుతున్నాయని ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని, మనమందరం కలిసి పనిచేయాలని కోరారు. ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఎన్నికల ఫలితాలు వచ్చాక విజయోత్సవ ర్యాలీల పేరిట ప్రజలకు ఇబ్బందులు సృష్టించవద్దని కమిషనర్ వెల్లడించారు. ఈ సందర్భంగా తాత్కాలికంగా ఏర్పాటు చేస్తున్న డిసిపి కార్యాలయాన్ని అలాగే శాశ్వతంగా ఏర్పాటు చేయబోయే భావన నిర్మాణానికి స్థలాన్ని కమిషనర్ సుధీర్ బాబు పరిశీలించారు

**మీడియాతో కాసేపు సుధీర్ బాబు**

ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎస్పీగా విధులు నిర్వహించిన సమయంలో పనిచేసిన పాత్రికేయులతో కమిషనర్ జి సుధీర్ బాబు కాసేపు మాట్లాడారు. సీనియర్ పాత్రికేయులతో ఆయన సంతోషంగా ముచ్చటించారు. పాలమూరు ప్రజలు ఎంతో మంచి వారని ఇక్కడి ప్రాంతం ఎంత అభివృద్ధి చెందిన ఇంకా స్నేహపూర్వకంగా అందరితో కలిసి ఉండడం నచ్చిందని అన్నారు. ప్రాంతం మారిన మనుషులు మారలేదని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులతో కమిషనర్ సుధీర్ బాబు ముచ్చటించారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు సుధీర్ బాబుతో ఫోటోలు దిగారు. కమిషనర్ వెంట డిసిపి సిహెచ్ శిరీష రాఘవేంద్ర పట్టణ సిఐ విజయ్ కుమార్ కొత్తూరు సిఐ నర్సయ్య ట్రాఫిక్ సిఐ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు..



# పిఎస్ మానాజీ పేట్ వల్లభాపూర్ పాఠశాలలను తనిఖీ

### మండల విద్యాధికారి శ్రీ బషీర్ అహ్మద్



నాగర్ కర్నూల్ ,అక్షిత బ్యూరో: లింగాల మండల పరిధిలోని పిఎస్ మానాజీ పేట్ వల్లభాపూర్ పాఠశాలలను మండల విద్యాధికారి శ్రీ బషీర్ అహ్మద్ . తనిఖీ చేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాలలకు సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించడం జరిగింది. ఎఫ్ ఎల్ ఎస్ బోధనపై మూడవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక శ్రద్ధ వహించాలి అని సూచించడం జరిగిందిప్రతి ఒక్క ఉపాధ్యాయుడు టీచింగ్ డైరీ ప్రకారం విద్యా బోధన చేయాలని సూచించడం జరిగింది. ఎఫ్ ఆర్ ఎస్ హాజర్ పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిర్మల్‌లో పోలింగ్ కేంద్రాల తనిఖీ చేసిన కలెక్టర్ అభిలాష అభినవ్

### ఓటింగ్ పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలన్న ఆదేశాలు




నిర్మల్, అక్షిత జిల్లా ప్రతినిధి: మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నిర్మల్ జిల్లాలో ఏర్పాటు చేసిన పలు పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లు, ఓటింగ్ ప్రక్రియ నిర్వహణ విధానం, భద్రతా చర్యలను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేస్తూ, ఓటింగ్ ప్రక్రియ వేగంగా మరియు పారదర్శకంగా సాగేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని, వారికి సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని పేర్కొన్నారు.

కలెక్టర్ మోడల్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. ఓటర్లతో కలిసి ఫోటోలు దిగారు. తొలిసారి ఓటు హక్కును వినియోగించుకుంటున్న యువ ఓటర్లు, వయోవృద్ధులను అభినందించి సన్మానించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సహా ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ బూతులను పరిశీలించిన జిల్లా ఎస్పీ. డాక్టర్.సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఐపీఎస్



నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: నాగర్ కర్నూల్ జిల్లాలో మూడు మునిసిపాలిటీలలో 65 వార్డులకు ఎలక్షన్స్ జరుగుతున్నందున జిల్లా ఎస్పీ డాక్టర్.సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఐపీఎస్ అన్ని పోలింగ్ స్టేషను లను పరిశీలించారు. అనంతరం ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందరూ స్వేచ్ఛయుత వాతావరణం లో ఓటు వేసుకునే విధంగా వెసులుబాటు కల్పించి వారి యొక్క భద్రతను చూసుకోవాలని వివిధ పోలింగ్ స్టేషన్ల దగ్గర ఉన్న పోలీస్ సిబ్బందికి పలు సూచనలు,సలహాలు ఇవ్వడం జరిగింది. జిల్లా ఎస్పీ గారి తో పాటు జిల్లా అడిషనల్ ఎస్పీ.ఎన్.వెంకటేశ్వర్లు, ఎస్బి సీఐ కనకయ్య మరియు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## దారారం గ్రామ సర్పంచ్ శ్రీనివాసులును సన్మానించిన ఉపాధ్యాయ బృందం



నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి: లింగాల మండల పరిధిలోని ధారారం గ్రామ సర్పంచ్ శ్రీనివాసులు ను దారారం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు మండల విద్యాధికారి బషీర్ అహమద్ సర్పంచ్ శ్రీను కు శాలువా కప్పి సన్మానం చేశారు.

## గ్రేటర్‌ను ముక్కలు చేయడం దుర్మార్గం

**బిఆర్ఎస్ విప్ వివేకానంద**

**స్పెషల్ ఆఫీసర్ల పాలనతో హైదరాబాద్‌ను దోచే కుట్ర**

**ఎన్నికలు తప్పించుకోవడానికే కార్పొరేషన్ల విభజన**



**అక్షిత న్యూస్ / గాజులరామరం:** హైదరాబాద్ నగరాన్ని స్పెషల్ ఆఫీసర్ల పాలనతో నడిపిస్తూ జీహెచ్ఎంసీ ఎన్నికలను కావాలనే ఆలస్యం చేసి నగరాన్ని దోచుకోవాలనే కుట్ర జరుగుతోందని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ తీవ్ర ఆరోపణలు చేశారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలపై ఘాటుగా స్పందించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌ను మూడు కార్పొరేషన్లుగా విభజించే ప్రభుత్వ నిర్ణయం పనికిమాలిన చర్య అని ఆయన అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 12 ఏళ్లపాటు ఎన్నికల ద్వారా సమర్థవంతమైన పాలన సాగిందని, బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ నిర్ణయాలు తీసుకుందని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాలనలో వైఫల్యం ఎదుర్కొంటూ హైదరాబాద్‌ను కమిషనరేట్లు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లుగా విభజించి పాలించాలని చూస్తోందని విమర్శించారు. ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు తెలియకుండా రహస్యంగా ఒప్పందాలు కుదుర్చుకుంటూ నిర్ణయాలు తీసుకుంటోందని ఆరోపించారు.

స్పెషల్ ఆఫీసర్ల నియామకంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాచరిక పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. స్థానిక సమస్యలను పరిగణనలోకి తీసుకుని ప్రజల అభిప్రాయాలతో నిర్ణయాలు తీసుకోవడం ప్రజాస్వామ్య విధానం అని, కానీ ప్రస్తుతం రాష్ట్రంలో రాచరిక పాలన కొనసాగుతోందని విమర్శించారు. జీహెచ్ఎంసీ ఎన్నికలను కావాలని ఆలస్యం చేస్తూ నగరాన్ని దండుపాళ్యం ముఠాగా దోచుకునే ప్రయత్నం జరుగుతోందని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి గ్రేటర్ హైదరాబాద్ గుండెకాయలాంటిదని, అలాంటి నగరాన్ని ముక్కలు చేసి పాలించడం దుర్మార్గమని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి పునరాలోచన చేసి సరైన నిర్ణయం తీసుకోవాలని, లేకపోతే ప్రజలతో కలిసి న్యాయపోరాటానికి సిద్ధమవుతామని కెపి వివేకానంద్ హెచ్చరించారు.

## శివాలయానికి 50 వేల ఆర్థిక సహాయం



**ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్:** మండల కేంద్ర పరిధిలోని రహీంఖాన్ పేటలో స్వయంభు గా వెలసిన శ్రీ మహాలింగేశ్వర స్వామి ఆలయానికి మహాశివ రాత్రి సందర్భంగా హైమాస్ట్ లైట్ లు ఏర్పాటు చేయుటకు పోతిరెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గనగాని మాధవి మల్లేశం గౌడ్ 50,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బూరుగు వెంకటేశం గౌడ్,మాజీ సర్పంచ్ మల్లెల పర్వతాలు, కొత్త మోహన్ రెడ్డి,సుధ గాని లింగయ్య గౌడ్,దుంప పరుశరాములు,బందారి బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ , ఉప సర్పంచ్‌లను సన్మానించిన అంగన్వాడీ టీచర్



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** లింగాల మండల పరిధిలోని సూరాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని మడాపూర్ గ్రామంలో అంగన్వాడీ కేంద్రం గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ సందర్శించారు. అందులో భాగంగా అంగన్వాడీ టీచర్. పుష్పావతి మరియు పాతిమ . ఆధ్వర్యంలో గ్రామ సర్పంచి శేఖర్ కు. ఉప సర్పంచ్ సబేరా బేగం కు శాలువా కప్పి సన్మానం చేశారు.

## మనసు చాటుకున్న జిల్లా ఎస్పీ. డాక్టర్.సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఐపీఎస్



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ దేశీ ఇటిక్యాల గ్రామ శివార్ దాటిన తర్వాత నేషనల్ హైవే 167 పై ఒక వ్యక్తి అదుపుతప్పి బుల్లెట్టు బండి మీద నుండి కిందపడి గాయాలతోటి రోడ్డు ప్రక్కన ఉన్నారు.అటుగా వైపు వెళుతున్న జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ అధి గమనించి తను ప్రయాణిస్తున్న వాహనాన్ని ఆపి ఎస్కార్ట్ లో ఉన్న ఆర్మూడ్ రిజర్వు పోలీస్ సిబ్బంది చేత గాయలతో పడి ఉన్న వ్యక్తిని లేపి రోడ్డు ప్రక్కన కూర్చోబెట్టారు. అదుపుతప్పి కింద పడిన వ్యక్తి తలకి బలంగా తాకిన గాయానికి ఒక బట్ట చుట్టి 108 వాహనానికి కాల్ చేసి ప్రమాదాన్ని తెలియజేశారు. అదేవిధంగా సంబంధిత పోలీస్ స్టేషన్ కి ఈ విషయాన్ని తెలియజేసి త్వరితగతిన ట్రీట్మెంట్ అందించాలని సూచించారు.

## నిఘా నీడన పటిష్ట పర్యవేక్షణ

**ఎస్పీ డి.జానకి**



**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి, మహబూబ్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని టీచర్స్ కాలనీ బ్రిలియంట్ స్కూల్, ఠాగూర్ స్కూల్, గాంధీ రోడ్ స్కూల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎస్పీ పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన భద్రతా చర్యలు, సిబ్బంది విధులు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, క్యూలైన్ నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అక్కడి అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన సూచనలు చేశారు.

జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని తెలిపారు. సీఐలు, డీఎస్పీల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్సులు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్సులు విధులు నిర్వర్తిస్తూ పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నాయని పేర్కొన్నారు. అదనంగా రూట్ మొబైల్ బృందాలు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ శాంతి భద్రతలను కట్టుదిట్టంగా పర్యవేక్షిస్తున్నాయని వివరించారు. ప్రజలు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ డి. జానకి, విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా పూర్తయ్యే వరకు పోలీసులు పూర్తి అప్రమత్తంగా ఉంటారని తెలిపారు.

## నేడు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చెయ్యండి

**తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ నాయకుడు మేకల సురేష్**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలకు నిరసనగా నేడు నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ నాయకులు మేకల సురేష్ కార్మికులకు పిలుపునిచ్చారు.బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ల కార్మిక హక్కులను హరిస్తున్నాయని, వాటిని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా విద్యుత్ సవరణ చట్టం?2025, వీబీజీఆర్ఏఎం చట్ట సవరణ బిల్లుల ద్వారా విద్యుత్ రంగాన్ని పూర్తిగా కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఈ బిల్లుల ద్వారా ఎల్‌బీపీలలో 100 శాతం విదేశీ పెట్టుబడిదారులకు అనుమతులు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం యత్నిస్తోందని, ఇది ప్రజా రంగ సంస్థల నిర్వీర్యానికి దారి తీస్తుందన్నారు.కార్మికుల ఉపాధి భద్రత, ప్రజలపై భారం పెంచే ఈ విధానాలను తిప్పికొట్టాలంటే సమిష్టి పోరాటమే మార్గమని, కార్మికులు, ఉద్యోగులు, ప్రజాసంఘాలు అందరూ ఐక్యంగా సమ్మెలోపాల్గొనాలని మేకల సురేష్ పిలుపునిచ్చారు.

# 'పెన్షన్ దయ కాదు? రాజ్యాంగ హక్కు'

**1999-2004 విద్యుత్ ఉద్యోగులకు పెన్షన్ ఇవ్వాలి**

**మీర్జా షకీల్ బేగ్**



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** తెలంగాణ విద్యుత్ శాఖలో 1999 నుంచి 2004 మధ్య నియమితులైన ఉద్యోగులందరికీ ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో పెన్షన్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ 1104 యూనియన్ భువనగిరి డివిజన్ అధ్యక్షుడు మీర్జా షకీల్ బేగ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా విలేజ్ ఎలక్ట్రిసిటీ వర్కర్ల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో అధికారిక గుర్తింపు లేకుండానే 15?20 సంవత్సరాల పాటు ప్రమాదకర పరిస్థితుల్లో విద్యుత్ పనులు నిర్వహించినవారే ఈ విలేజ్ ఎలక్ట్రిసిటీ వర్కర్లు. గుంటలు తవ్వడం, స్తంభాలు నాటడం, లైన్లు ఎక్కడం వంటి ప్రాణాపాయ పనులు చేస్తూ మారుమూల పల్లెలకు వెలుగులు నింపిన కార్మికులని ఆయన గుర్తు చేశారు. 2002 ప్రాంతంలో అధికారికంగా ఉద్యోగాల్లోకి తీసుకున్నప్పటికీ, అప్పటికే 40?45 ఏళ్ల వయస్సులో ఉండటంతో తగిన సర్వీసు కాలం పూర్తికాక చాలామంది పెన్షన్ హక్కును కోల్పోయారని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పెన్షన్ అనేది దయ కాదు? అది రాజ్యాంగబద్ధ హక్కు" అని స్పష్టం చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 21ల ప్రకారం మరియు సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం పెన్షన్ అనేది ఉద్యోగి చేసిన సేవలకు ఆలస్యంగా చెల్లించే వేతనం (ఆవటవతీతీవట చిజీణవబ) అని పేర్కొన్నారు. ఒకే విధమైన పని చేసిన ఉద్యోగులను కేవలం నియామక తేదీ ఆధారంగా పెన్షన్ నుంచి దూరం చేయడం స్పష్టమైన వివక్ష అని విమర్శించారు.రిటైర్మెంట్ తరువాత దయనీయ పరిస్థితి2021 నుంచి రిటైర్ అవుతున్న ఈ ఉద్యోగులు నెలవారీ పెన్షన్ లేకుండా జీవనం సాగించాల్సి వస్తోంది. ఈపీఎఫ్ ద్వారా కేవలం సుమారు రూ.2,000 మాత్రమే అందుతుండటంతో వృద్ధాప్యంలో ఆర్థిక భరోసా లేకుండా పోయిందని తెలిపారు. వైద్య భద్రత లేకపోవడం, మందులు?చికిత్స ఖర్చులు భరించలేని స్థితి, కుటుంబ అవసరాలు తీర్చుకోలేని పరిస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు. ప్రజలకు వెలుగులు నింపిన కార్మికులు నేడు తమ కుటుంబాలపై ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే సుమారు 400 మంది ఉద్యోగులు రిటైర్ కాగా, రాబోయే కాలంలో దాదాపు 2,500 మంది రిటైర్ కావాల్సి ఉందని, వేలాది కుటుంబాల భవిష్యత్తు ప్రభుత్వ నిర్ణయంపై ఆధారపడి ఉందని అన్నారు.

**ప్రభుత్వానికి డిమాండ్లు**

1999?2004 మధ్య నియమితులైన విద్యుత్ ఉద్యోగులందరికీ పాత పెన్షన్ విధానం లేదా ప్రత్యేక పెన్షన్ స్కీమ్ అమలు చేయాలి.

ఇప్పటికే రిటైర్ అయిన వారికి కనీస సామాజిక భద్రత కల్పించాలి.రిటైర్డ్ ఉద్యోగులకు వైద్య సదుపాయాలు / ఆరోగ్య బీమా అందించాలి.గ్రామాలకు వెలుగులు నింపిన కార్మికుల జీవితాల్లో కూడా వెలుగులు నింపడం ప్రభుత్వ ధర్మం, సామాజిక న్యాయం, రాజ్యాంగ బాధ్యత అని మీర్జా షకీల్ బేగ్ స్పష్టం చేశారు.

## మండల స్థాయి సాంస్కృతిక కార్యక్రమాల కరపత్రాలు విడుదల



**ఆత్మకూరు(ఎం)అక్షిత న్యూస్:** మండల కేంద్ర పరిధిలోని పాఠశాల మండల స్థాయి సంస్కృతిక కార్యక్రమాల కరపత్రలు విడుదల చేస్తూ..ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఆత్మకూర్ లో మాజీ ఎంపీపీ కీర్తిశేషులు జన్నాయికోడే అమృతమ్మ శంకరయ్య స్మారకార్థం,వారి కుమారులు,మాజీ నేతాజీ యువజన మండలి అధ్యక్షుడు జన్నాయికోడే యుగంధర్,మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ సహకారంతో,నేతాజీ యువజన మండలి,శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో జేఏఎస్ గార్డెన్స్ నందు నిర్వహించనున్న సందర్భంగా12వ వార్డులో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా కూరెళ్ళ అనిల్ మాట్లాడుతూ అమృతమ్మ శంకరయ్య మండల ప్రజలకు ఎన్నో అభివృద్ధి సేవలు చేశారు,వారి స్మారకార్థంగా ప్రతి సంవత్సరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారి కుమారులు మాజీ సర్పంచ్ నగేష్ యుగంధర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ ఉపాధ్యక్షులు ఉగ్గే నరేష్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగారపు చంద్రయ్య,బొడ్డు శివయ్య,వేముల ముత్తయ్య,గట్టు శ్రీరాములు,కదిరే నర్సింహ,బద్దుల నర్సయ్య,మామిడి అనిల్,పోలేపాక ఉప్పలయ్య,ఇంజమూరి నర్సింహ,బద్దుల వెంకటేష్,కొంగరి విద్యాసాగర్,బొడ్డు ప్రభాకర్,సూరారం శ్రీకాంత్,వేముల నవీన్,కదిరే లక్ష్మణ్,వేముల అర్జున్, బద్దుల మనోజ్,దుప్పల్లి రాఖీ,కదిరే పవన్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం జాతీయ కమిటీ సభ్యుడిగా ఎన్నికైన గొరిగె సోములు



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయు అనుబంధం)జాతీయ కమిటీ సభ్యుడిగా రామన్నపేట పట్టణానికి చెందిన గొరిగె సోములు ఎన్నిక కావడం జరిగింది. రాజస్థాన్ రాష్ట్రం సికర్ జిల్లా కేంద్రంలో ఈ నెల 7-9వరకు జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం అఖిల భారత మహాసభల్లో గొరిగే సోములును తెలంగాణ రాష్ట్రం నుండి ఎన్నుకోవడం జరిగింది. ప్రస్తుతం సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శిగా, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యత నిర్వహిస్తూ జిల్లా వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ సందర్భంగా సోములు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం అవలంబించే కార్మిక వ్యతిరేక విధానాలపై నిర్మాణరంగం కార్మికుల్ని ఏకం చేసి మరింత ముందుకు పోతానని నమ్మకంతో బాధ్యత అప్పగించిన జాతీయ కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పెండింగ్లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. జాతీయ కమిటీకి ఎన్నికైన గొరిగే సోములకు సిఐటియు మండల నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం,నకిరేకంటి రాము,వంగాల మారయ్య, అప్పం సురేందర్, పల్లె సత్యం తదితరులు అభినందనలు తెలిపారు.

## నూతన ఏఎమ్ఓ ను సన్మానించిన టీచర్స్ జేఏసీ నాయకులు



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** జిల్లా విద్యా శాఖ లో సెక్టోరియల్ అధికారి గా బాధ్యతలు స్వీకరించిన బి.కిరణ్ కుమార్ ని నాగర్ కర్నూల్ జిల్లా టీచర్స్ జేఏసీ నాయకులు జిల్లా విద్యా శాఖ కార్యాలయం లో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమం లో సూపరింటెండెంట్ నాగేందర్, టీచర్స్ జేఏసీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, జనరల్ సెక్రటరీ శ్రీధర్ శర్మ,ఆర్గనైజింగ్ కన్వీనర్ విజయ్ కుమార్, జాయింట్ సెక్రటరీ మురళి, ఇతర జేఏసీ నాయకులు, సెక్టోరియల్ అధికారులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## లింగాల పట్టణంలో డ్రైడేజీ కాలువల శుభ్రపరచడం

**గ్రామ అభివృద్ధి దిశగా కృషి**

**లింగాల గ్రామ సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ**



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** లింగాల మేజర్ గ్రామపంచాయతీ లో వాడల ఉన్నటువంటి డ్రైడేజీలను గ్రామ సర్పంచి పూజారి ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బందితో ప్రతిరోజు పారిశుద్ధ్య చర్యలు చేపడుతున్నారు. గత రెండు సంవత్సరాల పాటు సర్పంచులు లేనందువల్ల ఎక్కడికక్కడే పేరుకుపోయిన చెత్తాచెదారం పట్ల గ్రామ సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ ఎంతో శ్రద్ధ వహించి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లేష్ మరియు వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన వరంగల్ సిపి



**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలలో బుధవారం ఎన్నికలు జరుగుతుండడంతో, వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలో ఎన్నికలు జరుగుతున్న రెండు పోలింగ్ కేంద్రాలతో పాటు ఘన్పూర్ మున్సిపల్ సంబంధించి రెండు పోలింగ్ కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీతిసింగ్ సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును పరిశీలించడంతో పాటు, ఎన్నికలను సజావుగా జరిగేందుకు పోలీస్ బందోబస్తు ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించడంతో సంబంధిత పోలింగ్ స్టేషన్ ఇంచార్జ్ అయిన పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు.

పోలీస్ కమిషనర్ వెంట ట్రైనీ ఐపిఎస్ మనీషా నెహ్రా, ఏసీపీలు నర్సయ్య, భీం శర్మతో పాటు ఇన్స్ స్పెక్టర్లు, ఎస్. ఐ లు వున్నారు.

## మల్ రెడ్డిపల్లి ప్రగతికి ప్రతివారం మార్నింగ్ వాక్

### వార్డుల్లో సమస్యల పరిష్కారానికి కృషి

### సర్పంచ్ శ్వేత శివకుమార్



**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:** దామరగిద్ద మండలం మల్ రెడ్డిపల్లి గ్రామ అభివృద్ధి కోరకు గ్రామ సర్పంచ్ శ్వేత శివకుమార్ ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం మార్నింగ్ వాక్ నిర్వహిస్తామని తెలిపారు. ఈనెల 13న శుక్రవారం నుంచి గ్రామంలో 1 వ వార్డు నుండి ప్రారంభం చేస్తామని అన్నారు. గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి మార్నింగ్ వాక్ నిర్వహిస్తామని మల్ రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ శ్వేత శివ కుమార్ వెల్లడించారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని కోరారు.

## కార్మికుల ఐక్యతే సమాధానం

### ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికుల పోరాటం

### సార్వత్రిక సమ్మెను విజయవంతం చెయ్యాలి

### అఖిల భారత కార్మిక సంఘ కాంగ్రెస్

### భారత కమ్యూనిస్టు పార్టీ




**భద్రాద్రి కొత్తగూడెం ,అక్షిత ప్రతినిధి:** దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల రక్షణ కోసం రేపు నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని అఖిల భారత కార్మిక సంఘ కాంగ్రెస్, భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు పిలుపునిచ్చారు.భద్రాచలంలో జరిగిన సమావేశంలో అఖిల భారత కార్మిక సంఘ కాంగ్రెస్ పట్టణ నాయకులు గుంజ ఏడుకొండలు, నారపొంగు ఏసు మాట్లాడుతూ పట్టణంలోని కార్మికులు అధిక సంఖ్యలో సమ్మెలో పాల్గొని తమ హక్కుల సాధనకు ఐక్యంగా నిలవాలని కోరారు.కేంద్ర ప్రభుత్వ విధానాలు కార్మికులకు నష్టం కలిగించే విధంగా ఉన్నాయని వారు విమర్శించారు. కార్మికులకు ఉపాధి భద్రత కల్పించాల్సిన చట్టాల్లో మార్పులు చేసి, కార్మిక వర్గాల ప్రయోజనాలకు విరుద్ధంగా బిల్లులు తీసుకువస్తున్నారని ఆరోపించారు. భవిష్యత్తులో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు రంగానికి అప్పగించే ప్రయత్నాలు మరింత వేగం పొందే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.కార్మికుల సమస్యలపై ప్రతిపక్షాలు కూడా సమర్థవంతంగా స్పందించకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. కార్మికుల పట్ల ప్రభుత్వ విధానాలు మారకపోతే దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలను ఐక్యపరిచి విస్తృత స్థాయి ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.గురువారం జరగబోయే సార్వత్రిక సమ్మెలో అఖిల భారత కార్మిక సంఘ కాంగ్రెస్ మరియు భారత కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఐక్యతను చాటాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

# ఇంటింటా నంది పూజ

### గోసంపద రక్షణే మన ధర్మం

### ప్రభుత్వ తీరుపై విహెచ్‌పి గోరక్ష విభాగం ఆగ్రహం

### ఏప్రిల్ 15 నుండి మే 27 వరకు గోరక్షా కార్యక్రమాలు

### గోడ పత్రికను ఆవిష్కరించిన ప్రముఖులు



**సుల్తాన్ బజార్, అక్షిత ప్రతినిధి :** దేశీ గోవంశ రక్షణ సంవర్ధన సమితి మరియు విశ్వహిందూ పరిషత్ గోరక్ష విభాగం ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 10:30 గంటలకు ప్రత్యేక గోడ పత్రికను ఆవిష్కరించారు. రాబోయే పవిత్ర మహాశివరాత్రి (ఫిబ్రవరి 15) పర్వదినాన్ని పురస్కరించుకుని హిందువులందరూ భక్తిశ్రద్ధలతో "నంది పూజ" కార్యక్రమాన్ని నిర్వహించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న దేశీ గోవంశ రక్షణ సంవర్ధన సమితి, తెలంగాణ విశ్వహిందూ పరిషత్ ప్రాంత సహ కార్యదర్శి వెంకటరెడ్డి, మరియు గోరక్ష విభాగం తెలంగాణ ప్రాంత ప్రముఖ్ సుభాష్ చంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితులపై ఆవేదన వ్యక్తం చేశారు.?ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం నందుల (ఎద్దుల) రక్షణను పూర్తిగా విస్మరించిందని, ఒక వర్గాన్ని సంతృప్తి పరిచే ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతోందని వారు ఆరోపించారు. సాక్షాత్తు పోలీసుల పర్యవేక్షణలోనే నందులను కబేళాలకు తరలిస్తున్నారని, గోమాతతో పాటు నందులను కూడా రక్షించాల్సిన చట్టాలను ప్రభుత్వం తుంగలో తొక్కుతోందని మండిపడ్డారు. "నందులు లేనిదే గోసంతతి ఎలా అభివృద్ధి చెందుతుంది?" అని వారు ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు.



పశుసంవర్ధక శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగా, ఎలాంటి అనుమతులు, సర్టిఫికెట్లు లేకుండానే తెలంగాణలో వేలాది అక్రమ గోవధశాలలు యథేచ్ఛగా నడుస్తున్నాయని, ప్రభుత్వం వీటిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ నేపథ్యంలో హిందూ ధర్మ రక్షణ కోసం, గోవంశం వృద్ధి కోసం మహాశివరాత్రి నాడు ప్రతి ఒక్కరూ నంది పూజ చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. అలాగే శివరాత్రి నుంచి మొదలుకొని, ఏప్రిల్ 15 నుండి మే 27 వరకు రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా గోరక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

**కార్యక్రమంలో పాల్గొన్నవారు:** ఈ పవిత్ర కార్యక్రమంలో ధర్మాచార్య సంపర్క్ ప్రముఖ్ పగడాల బాలస్వామి, గోరక్ష విభాగం ట్రస్ట్ సెక్రటరీ నెల్లూరి శ్యామ్, పరిషత్ విభాగ కార్యదర్శి రాజేందర్ రెడ్డి, అలాగే భరత్ వంశీ, రాకాష్, ధీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటేసిన ఎమ్మెల్యే యెన్నం

### మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌గా అభివృద్ధికి కృషి

**మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి:** మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి వారి యెన్నం ప్రసన్నతో కలిసి నగరంలోని పద్మావతి కాలనీలో ఉన్న ప్రతిభా జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ నెం. 96లో ఈ రోజు ఉదయం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌గా అభివృద్ధి చెందిన తరువాత జరుగుతున్న మొట్టమొదటి ఎన్నికలు కావున, మనకు ఏ నాయకుడి వలన అభివృద్ధి పనులు జరుగుతాయో గమనించి, ప్రతి ఒక్కరూ తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలని






సూచించారు. ఎన్నికలు ఈ రోజు వరకు మాత్రమే ఉంటాయని, రేపటి నుండి అందరం అన్నదమ్ముల్లా, ఒకే కుటుంబ సభ్యుల్లా కలిసి మెలిసి ఉండాలని అన్నారు. రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల సమయంలో ఎటువంటి ఉద్రిక్తతలు, ఘర్షణలకు చోటు ఇవ్వకుండా ప్రశాంత వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనదని పేర్కొంటూ, ప్రజాస్వామ్యాన్ని బలపర్చే ఈ పవిత్రమైన హక్కును ప్రతి ఓటరు బాధ్యతగా భావించి తమ ఓటును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు వచ్చి నిర్భయంగా, స్వేచ్ఛగా తమ ఓటును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి, 22వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి ప్రవీణ, నాయకులు రఘురామిరెడ్డి, రామేశ్వర్ రెడ్డి, రమేష్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కామ్రేడ్ యానాల చంద్రారెడ్డి 43వ వర్ధంతి

**చంద్రన్న రక్తంతో ఎరుపుకు మెరుపద్దిన ఎర్రజెండా ఎగురవేత**

**అమరవీరులకు నివాళులు ఆశయాలు కొనసాగిస్తామని ప్రతిజ్ఞ**

**ప్రజల భూమి భుక్తి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత**

**భూస్వామ్య దోపిడీకి ఎదురు నిలిచిన ప్రజానాయకుడు కామ్రేడ్ చంద్రన్న**

**అమరవీరుల త్యాగాలు వృధా కావు ప్రజా ఉద్యమాల్లో పదిలం**

**సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మాండారి డేవిడ్ కుమార్**



**నాగారం అక్షిత న్యూస్ :** మండల పరిధిలోని డి. కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలో చంద్రారెడ్డి నగర్ వద్ద పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు, అమరుడు కామ్రేడ్ యానాల చంద్రారెడ్డి 43వ వర్ధంతిని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సభకు ఏఐకేఎంఎస్ డివిజన్ అధ్యక్షులు సంపెట కాశయ్య అధ్యక్షత వహించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు కామ్రేడ్ చంద్రారెడ్డి స్థూపం వద్ద సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మాండారి డివిడి కుమార్ జెండా ఆవిష్కరించి నివాళులర్పించారు. అనంతరం నూతన ప్రజాస్వామ్య విప్లవ సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులందరికీ సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ఓ డెమోక్రసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మండారి డేవిడ్ కుమార్ మాట్లాడుతూ కామ్రేడ్ యానాల చంద్రారెడ్డి తుంగతుర్తి ప్రాంతంలో విప్ల ఉద్యమాన్ని నిలబెట్టడంలో కీలకపాత్ర పోషించిన మహానేత అని తెలిపారు. ప్రజల భూమి, భుక్తి, గౌరవం కోసం ఆయన నిరంతరం పోరాడారని, భూస్వామ్య దోపిడీకి, పెత్తందారి అణచివేతకు ఎదురు నిలబడి పేదల హక్కుల కోసం జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. ఎమర్జెన్సీ కాలం లోనూ, అనంతర కాలంలోనూ, పోలీసుల దాడులు, భూస్వాముల అణచివేతల మధ్య ప్రజలను చైతన్యపరిచి ఉద్యమ మార్గంలో నడిపించారని తెలిపారు. ప్రజా నాయకునికి పెరుగుతున్న ప్రజాదరణ ప్రభావాన్ని భరించలేక కాంగ్రెస్ హంతక ముఠా, పోలీసుల అండతో 1983 ఫిబ్రవరి 11న పట్టపగలు డి. కొత్తపల్లి స్టేజి వద్ద అతి కిరాతకంగా హత్య చేసిన దుర్ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. కామ్రేడ్ చంద్రన్న రక్తంతో ఎరుపెక్కిన ఎర్రజెండా మరింత మెరుపు నద్దిందని తెలిపారు. నాయకులను హతమార్చిన ప్రజా ఉద్యమాలను ఆపలేరని చరిత్రే చెబుతోందని స్పష్టం చేశారు. 43 ఏళ్లయిన చంద్రన్న స్ఫూర్తి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిందని అన్నారు. ప్రస్తుతం దేశం, రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత గాలికి వదిలేస్తున్నారని విమర్శించారు. మాటలకు చేతులకు పొంతన లేకుండా పాలన సాగుతుందని, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ప్రజల ఆకాంక్షలు నెరవేరలే దని, నాయకుల కొనుగోలు రాజకీయాలు ప్రజా స్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయని ఎద్దేవా చేశారు. కామ్రేడ్ చంద్రారెడ్డి ఆసియా స్ఫూతితో ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని, పీడక ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బొడ్డు శంకర్, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ కుమార్, గ్రామ మాజీ సర్పంచ్ యానాల సుధాకర్ రెడ్డి, సంపేట కృష్ణమూర్తి, గ్రామ సర్పంచ్ దోమల పల్లి సంధ్య గోవర్ధన్, ఉప సర్పంచ్ నాగరాజు, పిడమర్తి భరత్, హేమలత, న్యూ డెమోక్రసీ మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భైంసా మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగింపు ?

**61.63 శాతం పోలింగ్ నమోదు**






**నిర్మల్, జిల్లా అక్షిత ప్రతినిధి ఫిబ్రవరి 11:** నిర్మల్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ బుధవారం ప్రశాంత వాతావరణంలో ముగిసింది. భైంసా మున్సిపాలిటీలో సాయంత్రం ఐదు గంటల వరకు సగటున 61.63 శాతం పోలింగ్ నమోదైనట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.

భైంసా పట్టణంలోని కిసాన్ గల్లీలో ఏర్పాటు చేసిన మోడల్ పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఓటర్లతో మాట్లాడి అందిస్తున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకుని, ప్రజాస్వామ్య హక్కును వినియోగించుకుంటున్నందుకు అభినందించారు. పోలింగ్ ప్రక్రియను క్రమబద్ధంగా, పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపాలిటీలలో ఉత్సాహభరితంగా పోలింగ్ కొనసాగిందని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. భైంసా మున్సిపాలిటీ పరిధిలోని 26 వార్డులలో మొత్తం 115 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. పట్టణంలో మొత్తం 51,118 మంది ఓటర్ల కోసం 74 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా, అందులో 31,505 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో 15,870 మంది పురుషులు, 15,634 మంది మహిళలు ఉన్నారు. సాయంత్రం ఐదు గంటల వరకు 61.63 శాతం పోలింగ్ నమోదైంది. భైంసాలో ఏర్పాటు చేసిన గ్రీన్ పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, పర్యావరణహితంగా, ఆకర్షణీయంగా రూపొందించినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ల సౌకర్యార్థం హెల్ప్‌డెస్క్‌లు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఓటర్ జాబితాలో పేరు గుర్తించడంలో ఇబ్బంది ఎదురైతే హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించాలని సూచించారు.

స్థానిక ఎమ్మెల్యే రాం రావు పటేల్ సహా పలువురు ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా కొనసాగుతున్న ఐదు మున్సిపాలిటీల ఎన్నికల ప్రక్రియ

**పోలింగ్ సరళి పోలీస్ బందోబస్త్ పరిశీలించిన పోలీస్ కమిషనర్**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లాలో కొనసాగుతున్న ఐదు మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఎదులాపురం వైరా కల్లూరు మధిర సత్తుపల్లి మున్సిపాలిటీలో కొనసాగుతున్న ఎన్నికల నేపథ్యంలో పలు పోలింగ్ స్టేషన్లను పోలీస్ కమిషనర్ సందర్శించారు. పోలీస్ బందోబస్త్ ఎన్నికల భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు రామానుజం కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తో పోలింగ్ పక్రియ బందోబస్త్ ఏర్పాట్లపై చర్చించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్ పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛా యుతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు.

## మహాత్మాగాంధీ జాతీయ అవార్డుల కార్యక్రమంలో సేవా పురస్కారం అందుకున్న పి.నాగులు ..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** హైదరాబాద్ నగరం రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మాగాంధీ జాతీయ అవార్డు కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ సంఘం రంగారెడ్డి జిల్లా ప్రెసిడెంట్ పి.నాగులు కి వారు వికలాంగుల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తున్న సందర్భంగా వారి విశిష్ట సేవలను గుర్తించి సేవా పురస్కారం ను సినీ గాయకుడు నల్గొండ గద్దర్ నరసన్న చేతుల మీదుగా అవార్డు, ప్రశంసా పత్రం లను అందజేశారు .ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, సినీ నటులు పసునూరి శ్రీనివాస్, పటాన్ చెరు పద్మశాలి సంఘం జనరల్ సెక్రటరీ, టి ఆర్ పి ఎస్ సంగారెడ్డి జాయింట్ సెక్రటరీ వై.వి రమణ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చేర్యాల పోలీస్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**చేర్యాల అక్షిత ప్రతినిధి:** చేర్యాల మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దమ్మ గడ్డ, పాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ అనేక పాఠశాల లోని పోలింగ్ స్టేషన్లలో బుధవారం జరుగుతున్న పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె. హైమావతి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ... చేర్యాల మున్సిపాలిటీలలో 12 వార్డులలో 24 పోలింగ్ కేంద్రం లలో ఓటింగ్ సరళి సజావుగా జరుగుతుందని తెలిపారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటర్లు తమకు కేటాయించిన పోలింగ్ బూత్ లకు చేరుకొని వారి ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. అక్కడక్కడ వైద్య శిబిరం, బిఎల్ఓ స్లిప్ పంపిణీ పోలింగ్ కేంద్రం లోపల ఉండడం చూసి ఆగ్రహం వ్యక్తం చేసి, వెంటనే కేంద్రం బయటకు మార్చాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రంలో 100 మీటర్ల వరకు వాహనాలను అనుమతి లేదని వృద్ధులను వికలాంగులను వీల్ చైర్ ద్వారా లోపలికి తీసుకురావాలని, ఫోన్ ఎవ్వరిని అనుమతి లేదని పోలింగ్ స్టేషన్ కి 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలు చేస్తూ గట్టి బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఏసిపి వెంకట్రావు, మున్సిపల్ కమిషనర్ నాగేందర్, తహసిల్దార్ దిలీప్ కుమార్, తదితరులు ఉన్నారు.

## డీకోన్ మోడ్యులర్ ఫ్యాక్టరీ ఇంటీరియర్ డిజైన్ స్టూడియో ప్రారంభం..

**ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..**



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** శేరిలింగంపల్లి డివిజన్ లో గల నార్నె ఈస్టేట్స్ మెయిన్ రోడ్డు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన డీకోన్ మోడ్యులర్ ఫ్యాక్టరీ ఇంటీరియర్ డిజైన్ స్టూడియోను బుధవారం రోజున రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన కార్పొరేటర్ ఈసందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా వ్యాపార రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అలాగే మరికొందరికి ఉపాధి కల్పించాలని, స్వయం ఉపాధి ద్వారా దేశాభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా పది మంది యువతకు ఉపాధి కల్పించినందుకు డీకోన్ మోడ్యులర్ ఫ్యాక్టరీ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రోషిని, అనూప్ మిశ్రా, కయితీ కొండల్ రావు, సీనియర్ నేత చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో ముమ్మర సమ్మె ప్రచారం:సీఐటీయు



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని వేంసూరు మండలనీలో గల పల్లెల్లో నేడు జరగనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె కోసం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ బుధవారంమర్లపాడు,వెనీకటాపురం,భరణిపాడు,కందుకూరు,దుద్దుపూడి తదితర గ్రామాలలో ముమ్మర ప్రచారంచేశారు.కార్మికులను పని ప్రదేశాల వద్ద కలుసుకొని కరపత్రాలు పంచుతూ సమ్మె విశిష్టతను వివరించారు.కార్మికులకు సమ్మె చేసే హక్కు,సంఘం పెట్టుకునే హక్కు,వేతనాలు పెంచుకున్నే హక్కు లేకుండా తెచ్చిన లేబర్ కోడ్లు రద్దు చేయాలని,విత్తన,విద్యుత్ సవరణ చట్టాలను రద్దు చేయాలని కోరుతూ సమ్మె జరుగుతుందని రాజకీయాలకు అతీతంగా గురువారం జరగనున్న సకలజనుల సమ్మె,నిరసన ప్రదర్శనలో ప్రజలు పాల్గొనాలని మల్లూరు పిలుపునిచ్చారు.బీజేపీ మోదీ ప్రభుత్వ ఒంటెద్దు పోకడకు వ్యతిరేకంగా దేశ రక్షణ కోసం జరుగుతున్న మహత్తర పోరాటమే సమ్మె అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆరెంపుల హరిబాబు,పరసా అప్పారావు, షేక్ బాజీ,బింగి వేణు,కిస్ట కొండయ్య, నల్లమోతుల శ్రీను,శివ,చీపి రామకృష్ణ, పూరేటి సుగుణరావు, తుంగా శేషయ్య, మధు, రాజేశ్వరి, మారుతమ్మ, కోలాగోపి, మేకల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు పటిష్టమైన పోలీస్ బందోబస్తు

**ప్రశాంతంగా కొనసాగిన సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీల ఎన్నికల పక్రియ**

**పోలింగ్ సరళి, పోలీస్ బందోబస్త్ పరిశీంచిన పోలీస్ కమిషనర్**



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** ఖమ్మం జిల్లాలో జరిగిన ఐదు మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఎదులాపురం, వైరా, కల్లూరు, మధిర, సత్తుపల్లి మున్సిపాలిటీలలో బుధవారం రోజు జరిగిన ఎన్నికల నేపథ్యంలో పలు పోలింగ్ స్టేషన్లను పోలీస్ కమిషనర్ సందర్శించారు. పోలీస్ బందోబస్త్ ఎన్నికల భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు, రామానుజం, కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తో పోలింగ్ పక్రియ, బందోబస్త్ ఏర్పాట్లపై చర్చించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్ పాటించేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛా యుతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకున్నాం అన్నారు, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించామన్నారు. ప్రజలు శాంతియుతవాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు.

## తండ్రికి ఓటేసేందుకు లండన్ నుండి తనయ




**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో తన తండ్రి కోసం లండన్ నుండి ఓటు వేసేందుకు ఓటరు చిలువేరు శ్రేయ జిల్లా కేంద్రానికి చేరుకొని ఓటింగ్లో పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలో ఆరవ వార్డులో బీఆరెస తరపున సీనియర్ నాయకుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలువేరు వెంకన్న బరిలో ఉండగా ఆయన కూతురు చిలువేరు శ్రేయ లండన్ లో ఎమ్మెస్ పూర్తి చేసుకున్నారు. ఓటు హక్కును వినియోగించుకోవడం ముఖ్యం కాగా ఒక్క ఓటు సైతం గెలుపోటములను తారుమారు చేసే పరిస్థితులు సైతం స్థానిక ఎన్నికల్లో ఉంటాయి. ఈ క్రమంలో తన తండ్రికి ఓటు వేసి మద్దతు తెలిపేందుకు ఆరవ వార్డు అభ్యర్థి చిలువేరు వెంకన్న కూతురు శ్రేయ జిల్లా కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ ఉర్దూ పాఠశాలలో తన అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు ను వినియోగించుకునేందుకు విదేశం నుండి స్వదేశానికి రావడంతో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.